రామయ్యకి ఆరోజు రాత్రి నిద్ర పట్టడం లేదు. నిద్ర దూరం కావటానికి కారణం అనారోగ్యం కాదు. పిల్లల మీద దిగులు కూడా కాదు. తనకు అన్నంపెట్టి దారితెన్ను చూపించిన పిండిమర గురించి. పిండిమర తనకు తల్లివంటిది అనీ, తన తల్లీ నవమాసాలు మోసి తనను కంటే పిండిమర తనను తన కుటుంబాన్ని జీవితకాలం వరకు మోస్తూనే వుంది. ఇప్పటి వరకు తనకు ఆరోగ్యం బాగానే వుంది. రేపు అనారోగ్యం చేసి తాను మూలనపడితే పిండిమర పరిస్థితి ఏమవుతుంది అని దిగులు.

ఇంతలో తలుపు చప్పుడైంది. తలుపు తీశాడు.

# వారసత్వం

**జొన్నలగడ్డ ఫణీంద్రమోహన్**



రామయ్య కొడుకు కృష్ణప్రసాద్ లోపలికి వచ్చాడు.

"ఉద్యోగం సంగతి ఏమైందిరా?" ఆతృతగా కొడుకును ప్రశ్నించాడు రామయ్య.

"నాన్నా లక్ష రూపాయలు ఇచ్చావంటే ఉద్యోగం మనదేనాన్నా" సంతోషంగా అన్నాడు కృష్ణప్రసాద్.

ఉద్యోగం అంటూ నీవు వెళ్ళిపోతే నా పిండిమర ఏమవుతుంది? అని ప్రశ్నించాడు రామయ్య.

" ఏహే ఎప్పుడూ పిండిమర చూసుకో అంటావేమిటి? నేను చదివిన చదువుకు పిండిమర అంటూ యంత్రాల దగ్గర పనిచేయాలా? అరలాగు వేసుకుని ఆ దుమ్ముధూళి వళ్ళంతా చేసుకోమంటావా? నీ కొడుకు సుఖంగా బతకటం నీకు ఇష్టం లేదా? అని అన్నాడు కృష్ణప్రసాద్.

"మా అమ్మ నవమాసాలు మోసిన తర్వాత నేను పుట్టాను. నీ తల్లి నవమోసాలు మోశాక నీవు పుట్టావు. మా అమ్మలేనిదే నేను లేను, మీ అమ్మ లేనిదే నీవు లేవు. పిండిమర అన్నపూర్ణదేవిరా అమ్మలా అన్నం పెట్టింది. నన్ను నలుగురిలో నిలబెట్టింది. పిండిమర చూసుకుంటూ నా కళ్ళముందు తిరుగుతూ ఇక్కడే వుండు. నీవు ఇక్కడ సంతోషంగా వుండాలి. మేము ప్రశాంతంగా వుండాలి. అందులోనే వుంది ఆనందం" అని అన్నాడు రామయ్య.

"నాకు లక్ష రూపాయలు ఇవ్వవన్న మాట" అన్నాడు కృష్ణప్రసాద్.

"ఒక్కసారి చెప్తే నీకు అర్థం కాదా? వెనకటికి ఎవడో తన పొలం కౌలుకి ఇచ్చి తాను కూలికి వెళ్ళాడట. అలా వుంది నీ పరిస్థితి" అని

అన్నాడు రామయ్య.
''నాకు లక్ష రూపాయలు ఇస్తే నీకు లక్షల కట్నం తెచ్చే కోడలు వస్తుంది నాన్నా'' అన్నాడు కృష్ణప్రసాద్.
''నీకు లక్ష రూపాయలు ఇవ్వనురా నేను చెప్పగలిగింది చెప్పాను. ఇక నీ ఇష్టం'' అన్నాడు రామయ్య. ''హు కొడుకు అభివృద్ధిలోకి వస్తానంటే ఓర్వలేని తండ్రివి, కుళ్ళుబోతు నాన్నవి నీలాంటి నాన్న ఎవరికీ వద్దు ఛీఛీ'' విసురుగా వెళ్ళిపోయాడు కృష్ణప్రసాద్.
కొడుకు అన్నమాటలు రామయ్య గుండెలో 'బాణంలా దూసుకుపోయాయి'.
ఇంతలో ఫోన్ మోగింది.
రామయ్య రిసీవర్ ఎత్తాడు.
''హల్లో నేనండి సీతను పుష్కర స్నానం అయిన తర్వాత భద్రాచలం వెళ్ళి వస్తాం. మన అబ్బాయి ఉద్యోగం విషయం ఏమైంది?'' ఆదుర్దాగా అడిగింది సీత.
''ఉద్యోగం కావాలంటే లక్ష రూపాయలు అడుగుతున్నాడు. లక్ష ఇస్తే మనవాడికి ఉద్యోగం వస్తుంది. లక్ష రూపాయలు నేను ఇవ్వనని చెప్పేశానులే'' అని అన్నాడు రామయ్య.
''సరే నేను వచ్చాక వాడికి, మీకు నచ్చచెబుతానులే'' అంటూ ఫోన్ పెట్టేసింది సీత.
వచ్చాక నచ్చచెబుతానంటే ఎక్కువగా తనకే హితబోధ చేస్తుంది. తక్కువగా కొడుకుకు హితబోధ చేస్తుంది. అంటే దీని అర్థం కృష్ణప్రసాద్‌కు లక్ష రూపాయలు ఇవ్వవలసిందే అనుకున్నాడు రామయ్య.
'' ఒరేయ్ కృష్ణ భోజనానికి రా'' అంటూ కొడుకుని పిలిచాడు రామయ్య
''నాకు ఆకలిగా లేదు. నీ దారిన నీవు తిను'' అంటూ తన గదిలోంచే సమాధానం ఇచ్చాడు కృష్ణప్రసాద్.
''దొర గారికి లక్ష రూపాయలు ఇవ్వనంటే అలిగారా ఏమిటి? నా మీద వున్న కోపం అన్నం మీద చూపించకు. ఈపాటి తిండికి నోచుకోక కొన్ని కోట్ల మంది అల్లాడుతున్నారు. ఈమాత్రం అన్నం మనం తింటున్నామంటే మనం ఒక విధంగా అదృష్టవంతులమే'' అన్నాడు రామయ్య.
కృష్ణప్రసాద్ రాలేదు.
రామయ్య భోజనం ముగించి తన గదిలోకి వెళ్ళిపోయాడు.
తండ్రి భోజనం ముగించి వెళ్ళిపోవడం గమనించిన కృష్ణప్రసాద్ భోజనం చేయడానికి వచ్చాడు. కృష్ణప్రసాద్‌కు వెక్కిళ్లు వచ్చాయి.
రామయ్య తన గదిలోంచి వచ్చి కొడుకుకు మంచినీళ్ళు అందించాడు.
''నా మీద అలక వచ్చినప్పుడల్లా నాతో భోజనం చేయకుండా నీవు ఒక్కడివే చేస్తావనీ నాకు తెలుసు. నీ భోజనం అయ్యేంత వరకు నేను నిద్రపోను అన్న సంగతి నీకు తెలుసు'' అన్నాడు రామయ్య.
కృష్ణప్రసాద్ తండ్రికేసి చూడసాగాడు. ఈ మనిషి ఎప్పుడూ ఇంతే. ఎంత తిట్టినా ఆ హృదయంలో ప్రేమ ఆంజనేయస్వామి వారి గుండెలో

## కుర్ర రైటర్




ఈ కుర్రాడి పేరు మిలాప్ జవేరీ. వయసు 24. మంచి మాటకారి. ఈ వయసుకే హిందీలో పెద్దపెద్ద సినిమాలకు డైలాగ్‌లు రాసిపడేశాడు. కాంటే, ఝంకార్ బీట్స్ ఇలా అరడజను సినిమాలున్నాయి. ప్రముఖ నగల వ్యాపారుల కుటుంబానికి చెందినవాడు.
మిలాప్ తాతగారు గతంలో హీరో కావాలని ప్రయత్నించి విఫలమయ్యారు. మనుమడు హీరో కాకపోయినా రైటరయ్యాడు. కాంటే సినిమాకు 12 రోజుల్లో డైలాగ్స్ రాశాడు.
స్కూల్లో నాటకాలు, కథలు రాసిన మిలాప్‌కి చిన్నప్పటినుంచి సినిమాకి మాటలు రాయాలని కోరిక. 15 ఏళ్లకే ఇంట్లోంచి బయటపడ్డాడు. తండ్రిని డబ్బులు అడగడం ఇష్టంలేక, చేతిలో చిల్లిగవ్వ లేకుండా అనేక కష్టాలు పడ్డాడు. 18 ఏళ్ల వయసులో ఝంకార్ బీట్స్‌లో అవకాశమొచ్చింది. ఇప్పుడు రెండు చేతులతో రాసేస్తున్నాడు.

శ్రీరాముడిని చూపించినట్టు చూపిస్తూ వుంటాడు. తాను తండ్రిని అర్థం చేసుకోలేక పోతున్నాడా? అని కృష్ణప్రసాద్ అనుకోసాగాడు.
రామయ్య కొడుకుకు కొసరి కొసరి వడ్డించసాగాడు. కృష్ణప్రసాద్ భోజనం ముగిసింది.

***

రామయ్యకు గతం గుర్తుకు రాసాగింది.
రామయ్య వాళ్ళ పూర్వీకులది కృష్ణా జిల్లాలోని పల్లెటూరు. పల్లెటూరు నుంచి పట్నంకు వలస వచ్చారు. రామయ్య పట్నంలోనే పుట్టాడు. పట్నం వచ్చినా వాళ్ళ బతుకులో పెద్దగా మార్పులేదు. రామయ్య చదువుకోవాలని వున్నా తండ్రి దానయ్య కొడుకు చదువుకు ఒప్పుకోలేదు. తన స్నేహితుడు మల్లేశం ద్వారా వెంకయ్య పిండిమరలో పనికి పెట్టాడు. రామయ్యను చూడగానే పనిలో కుదుర్చుకున్నాడు. ప్రారంభంలో వెంకయ్య రామయ్యచేత చిన్న చిన్న పనులే చేయించాడు.
కొంతకాలం తర్వాత తాను పక్కనే వుండి యంత్రాల దగ్గర పనిచేయించాడు.
రామయ్య నమ్మకస్తుడు. నిజాయితీపరుడని గుర్తించి తాను లేనప్పుడు పిండిమర బాధ్యతను అప్పగించేవాడు. పిండిమర చూసుకుంటూనే వెంకయ్య మరో వ్యాపారంలోకి దిగాడు.
వెంకయ్య తాను పెట్టిన కొత్త వ్యాపారంలో ఘన విజయం సాధించాడు.
''పిండిమర నీకు అమ్మేస్తాను రామయ్య నాకు ఇంత డబ్బు ఇస్తే చాలు'' అంటూ తెల్లకాగితంపై తాను కోరే డబ్బు అంకెను వేశాడు వెంకయ్య.
ఆ అంకెను చూడగానే రామయ్య గుండె గుభేలుమంది. ''అమ్మో అంత డబ్బా?'' అన్నాడు రామయ్య.
''నేను అడిగిన డబ్బు చాలా తక్కువ మీ నాన్న గారికి చెప్పి డబ్బు సిద్ధం చేసుకో'' అన్నాడు





## నవ్విస్తానంటున్న టబు

'ఏడుపుగొట్టు పాత్రలతో విసిగిపోయాను. కామెడీ పాత్రలివ్వండి బాబోయ్' అంటూ నిర్మాతలతో టబు మొరపెట్టుకుంటోంది. 'మాచిస్. చాందినీబార్' సినిమాల్లో తాను ఏడ్చి, జనాల్ని ఏడిపించిన టబు అవార్డులు మాత్రం కొట్టేసింది. ఈమధ్యనే వచ్చిన మక్బూల్‌లో కూడా ఇదే ఏడుపే. ఆ సినిమా ప్రివ్యూ చూసిన హృతిక్, సుస్మిత అందరూ టబుని అభినందిస్తూ ''ఇంత అద్భుతంగా ఏడ్వడం ఎలా సాధ్యం?'' అని అడిగారట. దాంతో టబుకి కోపం, ఏడుపు ఒకేసారి వచ్చేశాయి.

వెంకయ్య.

రామయ్య పిండిమర గురించి తండ్రికి చెప్పాడు.

రామయ్యకు పిల్లనిచ్చే సీత తండ్రి డబ్బు ఇవ్వడానికి ఒప్పుకున్నాడు.

రామయ్యకు పిండిమర స్వంతం అయిన నెలలోనే సీతతో పెళ్లి జరిగింది.

తమకు పుట్టిన ఒక్కగానొక్క కొడుకు కృష్ణప్రసాద్‌ను అల్లారుముద్దుగా పెంచారు.

కృష్ణప్రసాద్ కూడా బుద్ధిగా చదువుకుని చక్కగా పైకి వచ్చాడు. నగరంలో మంచి పేరు వున్న కాలేజీలో లెక్చరర్‌గా పనిచేస్తూ గవర్నమెంట్ జూనియర్ లెక్చరర్ అవ్వాలని అతని కోరిక. పైరవీలు చేసి లక్ష రూపాయలు లంచం పడేసి జూనియర్ లెక్చరర్ కావాలనే అతని కోరిక. లక్ష రూపాయలు ఇవ్వడం రామయ్యకు ఇష్టం లేదు. కానీ నిజంగా లక్ష రూపాయలు లంచం పెడ్తే ఉద్యోగం వస్తుందా? గాలిలో దీపం పెట్టి దేవుడా నీదే భారం అంటే ఎలా? అని రామయ్య వాదన.

సీత ఇంటికి వచ్చింది.

రామయ్య కొడుకు ఉద్యోగం గురించి చెప్పాడు.

''లక్ష రూపాయలు సర్దండి వాడు సుఖంగా ఉండటమే మనకు కావాలి'' అని అంది సీత.

''మరి నా పిండిమర సంగతి?'' అని ప్రశ్నించాడు రామయ్య.

''ఒరేయ్ మీ నాన్నగారి పిండిమర నీవు చూసుకోవచ్చు కదరా'' కొడుకుతో అంది సీత.

''ఏం నాన్నా నీవు చెప్తే నేను విననని మీ ఆవిడ చేత చెప్పిస్తున్నావా? నాకు లక్ష రూపాయలు ఇవ్వండి. డబ్బు మీ అంతట మీరు ఇస్తారా నన్ను తీసుకోమంటారా? నీవు చెప్పినా, నీ మొగుడు చెప్పినా నా నిర్ణయంలో మార్పు రాదు'' అని అన్నాడు కృష్ణప్రసాద్.

కొడుకు చెంప చెళ్ళుమనిపించింది సీత.

''మీ ఆవిడ. నీ మొగుడు ఏమిటిరా నీ మాటలు? పద్ధతిగా మాట్లాడటం నీకు తెలియదా? పది మందికి నీవు పాఠాలు చెప్పే స్థానంలో వున్నావు నీవు మంచిచెడ్డలు నిర్ణయించుకోలేవా? తల్లిదండ్రులతో మాట్లాడవలసిన పద్ధతులు ఇవేనా? నీకు లక్ష రూపాయలు పడేస్తాం మాకు నీ భవిష్యత్ ముఖ్యం కదా? తల్లిదండ్రులు ముఖ్యం కాదు కదా'' అంది సీత.

మరి రెండు రోజులలో కృష్ణప్రసాద్‌కు లక్ష రూపాయలు ఇచ్చాడు రామయ్య.

కొడుకుతో మాటలు తగ్గించేశారు రామయ్య, సీతలు. అనవసరంగా తల్లిదండ్రుల దగ్గర నోరు పారేసుకున్నానని కృష్ణప్రసాద్ బాధపడ్డాడు.

లక్ష రూపాయలు సంతోషంగా తీసుకుని వెళ్ళిపోయాడు కృష్ణప్రసాద్.

***

''ఏం బ్రదర్ డబ్బులు తీసుకొచ్చావా?''

> మీ ఆవిడ. నీ మొగుడు ఏమిటిరా నీ మాటలు? పద్ధతిగా మాట్లాడటం నీకు తెలియదా? పది మందికి నీవు పాఠాలు చెప్పే స్థానంలో వున్నావు నీవు మంచిచెడ్డలు నిర్ణయించుకోలేవా? తల్లిదండ్రులతో మాట్లాడవలసిన పద్ధతులు ఇవేనా?

కృష్ణప్రసాద్‌ను పలకరించాడు స్నేహితుడు దినేష్.

''డబ్బు తీసుకుని వచ్చాను. నిజంగా గవర్నమెంట్ ఉద్యోగం వస్తుందా? అసలే దళారులు పని. ఇందులో లాభపడతానా? నష్టపోతానా? అని అన్నాడు కృష్ణప్రసాద్.

నాకు అదే అనుమానం బ్రదర్. లక్ష రూపాయలు నీ మొహాన సమర్పించుకునే బదులు ఇటు అక్క పెళ్ళి చేయవచ్చురా అని మా నాన్నగారు అన్నారు'' అన్నాడు దినేష్.

''ఏం చేస్తాం బ్రదర్ ప్రభుత్వం ఉద్యోగాలకు సంబంధించి నోటిఫికేషన్ ఇవ్వటం లేదు. మనకు వేరే దారిలేక తల్లిదండ్రులను బతిమాలో బెదిరించో అప్పోసప్పో చేసి తేవటం వీళ్లకు సమర్పించుకోవటం మనం కోరుకునేది వస్తే బాగుండు అని అన్నాడు కృష్ణప్రసాద్.

దళారులతో పని విజయవంతంగా ముగిసి కోరుకున్న ఉద్యోగం రావాలి అనే కోరిక అక్కడకు వచ్చిన ప్రతి ఒక్కరిలోనూ వుంది.

అయితే దురదృష్టం కృష్ణప్రసాద్, దినేష్‌ల వెంట వుంది.

కృష్ణప్రసాద్, దినేష్‌లు తాము తెచ్చిన డబ్బు దళారుల చేతిలో పెట్టారు.

పిడుగులాంటి వార్త ఒకటి అక్కడకు వచ్చింది.

ప్రస్తుతం జరుగుతున్న నియామకాలలో అవకతవకలు జరుగుతున్నాయి. కావున నియామకాలు రద్దు చేస్తున్నట్టు కోర్టు నుంచి సమాచారం వచ్చింది.

దళారుల చేతిలో డబ్బు పెట్టిన వారు హాహాకారాలు చేయసాగారు.

***

కృష్ణప్రసాద్ ఇంటికి చేరుకున్నాడు.

జరిగినదంతా తల్లిదండ్రులకు చెప్పాడు.

లక్ష రూపాయలు చేజారినందుకు బాధపడాలో, గవర్నమెంట్ లెక్చరర్ అవ్వాలనే కలకన్న కొడుకు కల కల్లగా మిగిలిపోయినందుకు ఓదార్చాలో ఆ బాధలో వారికి అర్థం కాలేదు.

కృష్ణప్రసాద్‌కు మరో కష్టం జతకలిసింది.

స్టాఫ్ మరీ ఎక్కువగా వున్నారంటూ కొంతమందిని ప్రైవేట్ కాలేజీ నుంచి తొలగించారు.

వారిలో కృష్ణప్రసాద్ కూడా వున్నాడు.

రామయ్య, సీతలు కృష్ణప్రసాద్‌ను ఓదార్చారు.

మర్నాడు కృష్ణప్రసాద్ పిండిమరకు వచ్చాడు.

ప్యాంట్, షర్ట్ తీసి అరలాగు తొడుక్కున్నాడు. పిండి మర బోర్డును శ్రద్ధగా తుడిచాడు.